Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
11-2-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 89

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## డేటా అనుసంధానం వేగవంతం చేయాలి

**శాంతిభద్రతల పరిరక్షణలో విస్తృతంగా సీసీ కెమెరాలవినియోగం**

**వాట్సాప్ గవర్నెన్స్‌లో మరిన్ని సేవలు అందుబాటులోకి రావాలి**

**ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**


**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..అన్ని శాఖల మధ్య ఉన్న డేటాను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేసే పనుల్లో మరింత వేగం పెరగాలని సూచించారు. డేటా మొత్తం ఒక చోటుకు చేర్చి డేటాలేక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, మెరుగ్గా అందించేందుకు వీలుంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్నాలజీ లాంటి సాంకేతికతలను ఉపయోగించుకుని డేటాను విశ్లేషించుకుని ఆయా శాఖల పనితీరు మెరుగుపరచడానికి దోహదపడేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం అందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించగలమని, ప్రస్తుతం అందిస్తున్న సేవలతో పాటు అదనంగా ఏం అందించగలమో పరిశీలించాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించేవారికి సాంకేతిక అవరోధాలు లేకుండా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.

మిగతా 2లో

# అరాచకాలు, దుర్మార్గాల దుర్యోధన పాలన రేవంత్‌ది

### వాటిపై భూపోరాటం అనే యుద్ధం చేస్తున్న రైతులు

### ముఖ్యమంత్రి ఆరాటమంతా అల్లుడు, అదానీ కోసమే




**తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన**

**అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం**

**రైతలు భూములు**

**గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు**

**బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు**

**నారాయణపేట, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు.

మిగతా 2లో




## మతతత్వ ఎజెండాతో బిజెపి పోటీ

**ఎమ్మెల్సీ నామినేషన్లలో పొన్నం విమర్శలు**

**పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు**

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్‌ని అర్బన్ నక్సల్స్ అని ముద్ర వేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మతోన్మాదులు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

మిగతా 2లో

# పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

**పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి**

**బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి**

**తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు**

**పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి.

మిగతా 2లో

## రంగరాజన్‌కు సిఎం రేవంత్ పరామర్శ

**దాడికి పాల్పడ్డ వారిపై చర్యలకు ఆదేశం**

**ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై

మిగతా 2లో

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

**నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి**

**అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న

## అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

**కొత్తగా ఎన్నికైన వారి కోసం అవగాహన**

**శిక్షణ కార్యక్రామానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా రాక**

**అసెంబ్లీ రూల్స్ గురించి జగన్ తెలుసుకుంటే మంచిది**

**ఢిల్లీలో మీడియాకు వివరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని

మిగతా 9లో



# ఉత్తరాది రాష్ట్రాకంటే అభివృద్ధి చెందటం తప్పా

**ప్రదాని ఒకే ఎన్నిక వెనుక ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ దాని సారాంశం**

**రాష్ట్రాల హక్కులు లాక్కునేందుకు కేంద్రం యత్నం**

**దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి**

**మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉత్తరాది రాష్ట్రాలకంటే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయనా కేంద్రం నిధులు విడుదల చేయడం లేదా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశం.. ఒకే ఎన్నిక నిజానికి ఒకే వ్యక్తి..ఒకే పార్టీ అనే విధానమని..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రహస్య అజెండా అదే అని రేవంత్ రెడ్డి అన్నారు. నియోజక వర్గాల పునర్విభజన

మిగతా 2లో





# ఉత్తరాది రాష్ట్రాలకంటే అభివృద్ధి చెందటం తప్పా



మరో అంశమని, కుటుంబ నియంత్రణ విధానంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాది ని శిక్షిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మలయాళీ దినపత్రిక మాతృభూమి కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం ప్రసంగించారు. రాజ్యాంగం ప్ర సాదించిన గ్యారంటీలను, మన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అ నేది నినాదం మాత్రమే కాదని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం లాకోవాలని చూస్తోందని, అందుకు ప్రధాన ఉదాహరణ యుజిసిలో సంస్కరణల పేరిట విసిల నియామకాన్ని సిఎం గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఒక్కతాటిపైకి రాకుంటే ఇప్పుడున్న పార్లమెంట్ స్థానాలు కూడా జనాభా దామాషా ప్రకారం తగ్గే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు లాంటిదని అన్నారు. తెలంగాణను భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్.. విజన్ -2050, దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పనిచేయాలనే దానిపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ఒక ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామని వివరించారు. తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించామని, 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్ వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉందని, చార్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి అని చెప్పారు.

ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్స్‌తో 100 శాతం నెట్ జీరోగా మార్పు చేయనున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, దేశంలోని ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నామన్నారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుందని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గత యాభై ఏళ్లుగా కాలుష్యం కోరల్లో చిక్కి మూసీ కనుమరుగయ్యే స్థితికి చేరిందని, తమ ప్రభుత్వం మూసీకి పూర్వ వైభవం తీసుకురావాలనుకుంటోందన్నారు. గోదావరి నీటిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా మార్చనున్నామని, అక్కడే 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఈ నేపథ్యంలో తాము డ్రై పోర్ట్ నిర్మించనున్నామని, దానిని ఆంధ్రప్రదేశ్‌లోని సీపోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా కలుపుతామని వివరించారు. హైదరాబాద్ వృద్ధి చెందితేనే తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుందని, అభివృద్ధి మొదట నగరాలతోనే మొదలవుతుందనేది తన భావన అని, హైదరాబాద్ రైజింగ్ కావాలంటే అది వేగవంతమైన, పరిశుభ్రమైన, సుక్షితమైన అవకాశాలు కల్పించే నగరంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాము రీజనల్ రింగు రోడ్డును, రైల్వే లైను నిర్మించబోతున్నామని, ఈ రెండింటిని రేడియల్ రోడ్ల ద్వారా కలపనున్నట్లు వివరించారు. తాము ఇటీవల ఎనర్జీ పాలసీని విడుదల చేశామని, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించామని, ఈవీల అమ్మకాల్లో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో ఉందని, రాష్ట్రంలోని మూడు వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీలుగా మార్చనున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్- ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న సెమీ అర్బన్ ఏరియాను ఉత్పత్తి (మాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా మార్చబోతున్నామని, ఇది చైనా౦1 అనే తమ వ్యూహానికి ప్రపంచానికి సమాధానంగా నిలవనుందని అన్నారు. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉందని, వాటికి అదనంగా ఎఫ్ఎంసీజీ, రక్షణ రాకెట్స్, స్పేస్, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందు వరుసలో నిలవాలనుకుంటున్నామన్నారు. భారతదేశానికి డాటా సెంటర్ హబ్‌గా, పంప్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవనుందని తెలిపారు. దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిక్కులకు అనుసంధానమై, దక్షిణాది రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉన్న తెలంగాణ దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్ఆర్ఆర్ వెలుపల నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న గ్రామాలను మార్చాలనుకుంటున్నామని, గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తామన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం అని, దళితులు, ఓబీసీలు, గిరిజనులు, మైనారిటీలకు సామాజిక న్యాయం చేస్తామని తమ నాయకులు రాహుల్ గాంధీ అభయమిచ్చారని చెప్పారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దానిని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని, జనాభా దామాషా ప్రాతిపదికన తాము వనరులు సమకూర్చుతామన్నారు. వర్గీకరణ కోసం 30ఏళ్లుగా మాదిగ సోదరులు పోరాడుతున్నారని, వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత వర్గీకరణ చేపట్టాలని తాము ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకున్నామన్నారు.

## రంగరాజన్‌కు సీఎం రేవంత్ పరామర్శ

దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 'ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నాం. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని రంగరాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారని డీసీపీ వివరించారు. '2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను స్థాపించాడు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు.రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమన్నాడు. ఈ నెల 6న అందరూ యాప్రాల్‌లో కలిశారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాటితో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో వీరరాఘవరెడ్డి అనుచరులు 25మంది నల్ల దుస్తుల్లో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశాడు. ప్రస్తుతం మణికొండలో ఉంటున్న వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం' అని డీసీపీ తెలిపారు.

## పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి.

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాశ్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అరాచకాలు, దుర్మార్గాల దుర్యోధన పాలన రేవంత్‌ది



రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప

ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## డేటా అనుసంధానం వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృతంగా సీసీ కెమెరాలు?రాష్ట్రంలో ఇప్పటివరకు 14,770 సీసీ కెమెరాలను వినియోగంలో ఉన్నాయని, శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరస్థులను పట్టుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర సాంకేతికను ఉపయోగించుకోవాలన్నారు. నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయన్నారు. నేరం జరిగిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ ఉన్నతాధికారికి అలర్ట్ మెసేజ్ వెళ్లి, నేరస్థులు పారిపోకుండా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు సహాయపడేలా రూపకల్పన చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపైన కూడా ముందుగానే నిఘా పెట్టి, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీజీఎస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు ఏఏ దశల్లో ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగించుకోవడానికి గూగుల్ సంస్థ సహకారం అందిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త, సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా, జీఎస్ డబ్ల్యూ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ ఎజెండాతో బిజెపి పోటీ

బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలని అభ్యర్థిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నాని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరంర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని, గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందన్నారు. నాలుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, నాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, జిల్లా ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకమన్నారు. అనంతరం పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డి ని అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని, కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇస్తామని చెప్పాము ఇచ్చామని, బీజేపీ తో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. డిపాజిట్ రాదనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలు ఇస్తే సీఎం రేవంత్ నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, కేంద్రమంత్రిగా ఉండి బండి సంజయ్ రూపాయి కూడ తీసుకు రాలేదన్నారు. బ్జడెట్ లో తెలంగాణ రూపాయి పెట్టించలేని బీజేపీ నలుగురు ఎంపీ లు సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ మాట నిలుపుకుంది కాబట్టి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలన్నారు. ఏడాది కాలం లో రేవంత్ రెడ్డి ,శ్రీధర్ బాబు రెండు లక్షల 30 కోట్లు పెట్టుబడులు తీసుకు వచ్చారని, ఏ ప్రభుత్వం కూడ చేయని కుల సర్వే చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. బీసీ కుల గణన చారిత్రాత్మకం . కాంగ్రెస్ చేసిన కుల గణన వల్లే 56శాతం బీసీలున్నట్లు తేలిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఆలయ అర్చకులపై దాడి చేయడం దారుణం

### ఆలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి : కేటీఆర్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఆలయ అర్చకులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ అన్నారు. సోమవారం ఉదయం అర్చకుడు రంగరాజన్‌ను కేటీఆర్ కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కుటుంబం సేవ చేస్తోందన్నారు. రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు. రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. వారిలో 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డిని ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని సోమవారం మొయినాబాద్

# ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు


### ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

### ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ధి దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్దిదారుల కోసం తమ స్థలంలో లబ్దిదారుడు ముగ్గు పోసుకొని సిద్ధమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్దిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.



## పాతబస్తీలో అగ్ని ప్రమాదాలు

### సుమారుగా 30 షాపులు దగ్ధం..

### 20 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు ఆర్పించిన సిబ్బంది

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అగ్ని ప్రమాదాలతో నగరవాసులను కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి... 20 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు... అగ్ని ప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్థి నష్టం భారీగానే జరిగినట్టు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదము జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నమ్మించి యువతిపై లైంగిక దాడి చేసిన ఆటోడ్రైవర్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టించిన కాంగ్రెస్


### బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

### అప్పటివరకు మా పోరాటం ఆగదు: కవిత

జగిత్యాల, (క్రైమ్ మిర్రర్): ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని..కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాల ను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు.

## పోలీసులతో బేరసారాలకు దిగిన మస్తాన్ అలీ

### విచారణలో కొత్తకొత్త విషయాలు వెలుగులోకి



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): నగ్న వీడియోల కేసులో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని అరెస్ట్ చేసిన పోలీసులు జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. అలాగే మస్తాన్ సాయి ఎఫ్ఐఆర్‌లో కూడా కీలక విషయాలు వెల్లడించారు పోలీసులు. నగ్న వీడియోలే కాకుండా డ్రగ్స్ పార్టీలు కూడా చేసుకున్నట్లు బయటపడింది. వారాంతరాల్లో మస్తాన్ సాయి ఇంట్లో జరిగే డ్రగ్స్ పార్టీలకు యువతీయువకులు పాల్గొన్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో డ్రగ్స్ బయటపడటంతో నార్కోటిక్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. ఇక తాజాగా మస్తాన్ సాయి లావణ్య కేసులో మరో ఆడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మస్తాన్ సాయి, అతడి తండ్రి మాట్లాడిన ఆడియో బయటపడింది. వీరు ఏకంగా పోలీసులతోనే బేరసారాలు ఆడినట్లు ఆడియోలు స్పష్టంగా వినిపిస్తోంది. మస్తాన్ సాయిపై లావణ్య పెట్టిన కేసులో పోలీసులతో బేరసారాలకు దిగారు వీరు. గతంలో ఏపీలోని గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిపై లావణ్య కేసు పెట్టింది. ఈ క్రమంలో ఈ కేసును తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పోలీసులతో బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. ఛార్జ్‌షీట్ వేసే సమయంలో తమకు అనుకూలంగా రాస్తే డబ్బులు ఇస్తామని మస్తాన్ సాయి, అతడి తండ్రి పోలీసులకు తెలిపారు. పోలీసులకు డబ్బులు ఎరవేసి మరీ తనకు అనుకూలంగా కేసును మార్చుకున్నాడు మస్తాన్ సాయి. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ఉన్నది ఉన్నట్లుగా కాకుండా మనకు అనుకూలంగా ఛార్జ్‌షీట్ ఉండాలని తండ్రితో మస్తాన్ సాయి మాట్లాడిన ఆడియో ఇప్పుడు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. గతంలో మస్తాన్ సాయి సోదరి వద్దకు లావణ్య వెళ్లింది. ఈ క్రమంలో ఆమె వీడియోలు తీశాడు మస్తాన్ సాయి. దీనిపై ప్రశ్నించగా లావణ్యపై విచక్షణారహితంగా దాడి చేశాడు.. అంతేకాకుండా లైంగిక దాడికి కూడా పాల్పడినట్లు అప్పట్లో పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది లావణ్య.ఈ కేసుకు సంబంధించి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కాకుండా తమకు అనుకూలంగా ఛార్జ్‌షీట్ వేసే విధంగా పోలీసులతో మస్తాన్ సాయి, తండ్రి బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. పోలీసులు కూడా మస్తాన్ సాయికి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నగ్నవీడియోలు, డ్రగ్స్ కేసుకు సంబంధించి సోమవారం మస్తాన్ సాయిని పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది.

## మరోమారు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### రాజేంద్రనగర్‌లో రెండు హోటళ్లలో అపరిశుభ్రత

### కాలం చెల్లిన పదార్థాలతో వంటకాలు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): వివిధ రకాల వంటకాలకు బ్రాండ్ అయిన హైదరాబాద్‌లో రోజు రోజుకు ఆహార కల్తీ ఘటనలు పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ఫుడ్ కల్తీ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. బిర్యానీలో బల్లి.. సాంబార్‌లో బొద్దింక వంటి వార్తలు నిత్యం వినిపిస్తున్నాయి. ధనార్జనే లక్ష్యంగా కొందరు హోటళ్ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిన కూరగాయలు.. ఎకాలంచెల్లిన పదార్థాలతో వంటలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో బయట ఫుడ్ తినాలంటేనే నగరవాసులు జంకే పరిస్థితి తలెత్తింది. ఆహార కల్తీ ఘటనలు రోజు రోజుకు పెరిగిపోతుండటం తో ఫుడ్ సేఫ్టీ అధికారులు దూకుడు పెంచారు. నగరంలో నిత్యం ఏదో ఒక చోట తనిఖీలు చేయడంతో పాటు.. కస్టమర్ల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే అక్కడి వెళ్లి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేశారు. రాజేంద్ర నగర్‌లోని ది ఫోర్ట్, డెలిష్ బై హోమ్స్ కిచెన్ రెస్టారెంట్?లో అధికారులు చెక్ చేశారు.తనిఖీల్లో భాగంగా.. రెండు హోటల్స్ ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు.. కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నట్లు గుర్తించి హోటల్ నిర్వాహకులపై అధికారులు మండిపడ్డారు. ఏకంగా కిచెన్‌లో బొద్దింకలు తిరుగుతుండటంతో చూసిన అధికారులు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెస్టారెంట్లో గడువు ముగిసిన ఫుడ్ ఇన్గ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో రెస్టారెంట్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులిచ్చారు.

## ఎడిటోరియల్



# సొంతింటి కలకు ప్రభుత్వాల మోకాలడ్డు

### ధరలకు తోడు అనేక రకాల పన్నుపోట్లు

**హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. రియల్ రంగం పూర్తిగా దెబ్బతింటోంది. ప్రజల్లో ఇల్లు కొనుక్కోవాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వా తీరు ఉంటోంది. భూముల ధరలు పెరగడం, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడం, ఇళ్లు అందుబాటులో లేకుండా పోవడం అన్నది అభివృద్ధికి సంకేతం కాదు. ఇది తిరోగమన చర్యగా చూడాలి.**

ప్రధానంగా రియల్ రంగంతో వేలాదిమంది ఉపాధి పొందుతున్నారు. వివిధ రకాల వృత్తులు దీనితో పెనవేసుకుని వున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాలయాపన చేస్తూ...పోయేబదులు సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించాలి. ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనాలనుకుంటున్న వారికి పన్నుల భారతం తడిసి మోపెడు అవుతోంది. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 20 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం

లేదు. తెలంగాణలో కెసిఆర్ పుణ్యమా అని లోన్‌పైనా 50వేల అదనపు పన్నులు వేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు దోపిడీ కేంద్రాలుగా మారాయి. నిజానికి బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే కనిపిస్తోంది.

సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతు న్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ప్రధాన మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ అభివృద్ధిలో దూసుకుని పోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి.

**బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు.**

**రా**ష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్దంగా ఉండడం లేదు. ఒకప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి పరిస్థితు ల్లో ఉన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం





# మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం!

కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు

సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ సడలింపులపై ఒక్కరూ మాట్లాడడం లేదు. తానో గొప్ప విజనరీ అని చెబుతున్న చంద్రబాబు కూడా దీనిపై ఎక్కడా చర్చించడం లేదు. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేవలం పొగడ్తలకే పరిమితమయ్యారు. ఏ అంశాన్ని కదిలించడం లేదు, కదిలిస్తే తన రాష్ట్రానికి ఎక్కడ నిధులు రావో అన్న భయం ఆయనలో ఉంది. నితీశ్ కుమార్ తదితరులు కూడా ప్రేక్షకులుగా మారారు. ప్రధాన ప్రతిపక్షమే నాయకత్వ లోపంతో ఉంది. రాహుల్‌కు దేశంపైనా, సమస్యలపైనా

అవగాహన లేకుండా పోవడం కూడా ఇందుకు కారణమని చెప్పుకోవాలి. నిజానికి జిఎస్టీపై తక్షణం ఈ సమావేశల్లో చర్చించాలి. దానివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చర్చించాలి. పన్నుల వల్ల ప్రజలు ఎంతగా దెబ్బతింటున్నారో చర్చించాలి. కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఈ ఒక్క అంశంపై ఎన్నిరోజులైనా చర్చించేందుకు నిలబడగలగాలి. కానీ ఆ పని చేయడం లేదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్లకు చేరడం చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలపై పన్నుల కొరడా అని గుర్తించడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర అని మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండ లేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణ లు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను సడలింపులు, ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపులు కేవలం పైపూతలు మాత్రమే. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ వంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కసరత్తు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయగలగాలి. ప్రజల్లో ఇమేజ్ పొందాలంటే ఇదే సమయం. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయగలిగేంతగా బలం ప్రతిపక్షానికి ఉంది. దీనిని ఉపయోగించుకునే సామర్థ్యం రాహుల్‌కు ఉందా లేదా అన్నది చూడాలి. ప్రతిపక్షనేతగా ఎదగాలంటే ప్రజల సమస్యలపై చర్చించాలి. ఏదో ఒక పనికిరాని సమస్యను ముందుకు వేసుకుని ధర్నాలు, ప్లకార్డు ప్రదర్శనలు చేసినంత మాత్రాన ప్రజలు పట్టించుకోరు. ప్రధాన సమస్యలపై చర్చించేలా కాంగ్రెస్‌లో కూడా సరైన నేతలు కాని, సలహాలు కానీ ఇచ్చేవారు కరువయ్యారు. అందుకే మోడీని ఎదిరించేలా ప్రతిపక్ష బాధ్యతలను రాహుల్ నిర్వహించడం లేదు.

# డంకీరూట్‌లో అక్రమంగా ప్రవేశం

### సాహసంతో ప్రాణాల మీదకు తెచ్చుకున్న జనం

### తాజాగా పంజాబీ యువకుడు దుర్మరణం

**డం**కీ రూట్..అంటే దొంగమార్గమని వేరుగా చెప్పనక్కరలేదు. అగ్రరాజ్యంలో ఈ రూట్లో ప్రవేశించేందుకు యత్నించిన అనేకమంది అసవులు బాసారు. ఇందులో అనేకదేశాల వారూ ఉన్నారు. భారీతయులు కూడా ఇలా ప్రత్యయ్నించి ప్రాణాలు పోగట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్రమంగా తమ దేశానికి వచ్చిన 104 మంది భారతీయులను ఇటీవల అమెరికా తిప్పి పంపిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. దీంతో అగ్రరాజ్యంలోకి అక్రమంగా వెళ్లగలిగే మార్గాలపై చర్చ మొదలైంది. ఈనేపథ్యంలోనే తాజాగా ఓ పంజాబీ యువకుడు డంకీ రూట్ లో అమెరికా వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. 33 ఏళ్ల గుర్‌ప్రీత్‌సింగ్ గ్వాటెమాలాలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని మృతుడి కుటుంబసభ్యులు మీడియాకు వెల్లడించారు. 'నా సోదరుడు గుర్‌ప్రీత్ అమెరికా వెళ్లేందుకు మూడు నెలల కిందట ఇంటి నుంచి బయల్దేరారు. ఇందుకోసం చండీగఢ్‌లోని ఏజెంట్ బల్వీందర్‌సింగ్‌ను సంప్రదించాడు. అతడు రూ.16.5 లక్షలు తీసుకొని నా సోదరుడిని గయానా పంపించాడు. అక్కడ ఓ పాకిస్థానీ ఏజెంట్‌కు అప్పగించాడు. అనంతరం మరికొందరు వలసదారులతో కలిసి పనామా అడవి గుండా కొలంబియాకు బయల్దేరాడు. మధ్యలో ఓసారి మాకు ఫోన్ చేసి గ్వాటమాలాలోని హోటల్‌లో ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఇటీవల ఓ వ్యక్తి మాకు ఫోన్ చేసి గుర్‌ప్రీత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పాడు. కారులో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడని తెలిపాడు. ఆ తర్వాత ఐదారు నిమిషాలకే నా సోదరుడు చనిపోయినట్లు సమాచారమిచ్చారు' అని గుర్‌ప్రీత్ సోదరుడు తారాసింగ్ మీడియాకు వివరిస్తూ కన్నీరుమున్నీరయ్యారు.

# విమర్శకులకు శతకంతో సమాధానం

### మరోమారు దూకుడు ప్రదర్శించి రోహిత్

### చాలాకాలం తరవాత ఆకట్టుకున్న కెప్టెన్

ఆడు మగాడ్రా బుజ్జీ..అన్న ఓ సినిమా డైలాగ్ ఇప్పుడు కెప్టెన్ రోహిత్ శర్మకు సరిగా సరిపోతోతుంది. విమర్శకులకు తన శతకంతో గట్టిగా సమాధానం చెప్పాడు. ఇటీవలి కాలంలో పేలవమైన ఫామ్‌లో ఉన్న రోహిత్ కటక్ వన్డేలో వీరవిహారం చేశాడు. మునుపటి రోహిత్ అని నిరూపించుకున్నాడు. భారీ స్కోరు కళ్లముందున్నా...అలవోకగా ఆడుతూ సాగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భారత్ జోరు కొనసాగుతోంది. వరుస మ్యాచ్‌లలో విఫలమవుతూ వస్తున్న టీమిండియా సారథి రోహిత్ శర్మ సెంచరీతో కదంతొక్కాడు. 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో చెలరేగిన హిట్‌మ్యాన్ 119 పరుగులు చేసి భారత్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. రోహిత్‌కు తోడు మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(60) సైతం అర్ధ శతకంతో చెలరేగి భారత్‌కు శుభారంభం ఇచ్చారు. మూడ వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది.మొత్తంగా రోహిత్ చాలారోజుల తరవాత కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. కటక్ వండేలో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(65), జోరూట్(69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(41), జోస్ బట్లర్(34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35)రాణించగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తీ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష ఛేదనకు దిగిన భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు

308 పరుగులు చేసి విజయం సాధించింది. కెప్టెన్ రోహిత్ శర్మ శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(44), అక్షర్ పటేల్(41 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. భారీ లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ భారీ




సిక్సర్లతో విధ్వంసం చేశాడు. పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 77 పరుగులు చేసింది. పవర్ ప్లేలోనే రోహిత్ శర్మ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. తర్వాత శుభ్‌మన్ గిల్ 45 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 136 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని జేమీ ఓవర్టన్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన కవర్ డ్రైవ్‌తో బౌండరీ కొట్టాడు. కానీ అతన్ని ఆదిల్ రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం కావడం విశేషం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్ వేగంగా పరుగులు చేశాడు. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మొత్తంగా రోహిత్ శర్మ దూకుడుతో అభిమానులు కేరింతలు కొట్టారు. చాలకాలం తరవాత క్రికెట్ మజాను ఆస్వాదించారు.




# రాష్ట్రంలో కౌరవుల రాజ్యం..
# దుర్యోధనుని పాలన..!


**రేవంత్ దమ్ముంటే రాజీనామా చెయ్...!! 50వేల కంటే ఎక్కువ ఓట్లతో రేవంత్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..!**

**రేవంత్ కు కేటీఆర్ ఓపెన్ ఛాలెంజ్...! కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్షలో పాల్గొన్న కేటీఆర్...!**

**రేవంత్ అనుముల సోదరుల కోసం,అదానీ కోసం పని చేస్తున్నారు..!**

**రేవంత్ రెడ్డి 420 రోజుల పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం..!**





**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణలో సంవత్సరం కాలంగా కౌరవ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం కోస్గి పట్టణ శివారులో అధికార పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు..లగచర్ల భూముల వ్యవహారాలకు వ్యతిరేకంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో కౌరవుల రాజ్యం..దుర్యోధనుని పాలనాల సాగుతోందని కేటీఆర్ విమర్శించారు. 420 హామీలు ఇచ్చి.. అడ్డిలో గుడ్డిగా గెలిచి. 14 నెలల కాలంలో ఈ రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. 49 వేల 500 కోట్ల రుణమాఫీ డబ్బులకు గాను కేవలం 18 వేల లోపు రుణమాఫీ డబ్బులు వేశారన్నారు.రైతు భరోసా డబ్బులు ఇచ్చారా..?పెండ్లిలకు తులం బంగారం ఇచ్చారా..? యువతులకు స్కూటీలు ఏవి..? ఇవి అన్ని మరిచిపోయి అదానికి..రేవంత్ రెడ్డి బ్రదర్స్ కు.. అల్లుడికి పేదల భూములను అప్పగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేశారని కేటీఆర్ ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గంలో కురుక్షేత్ర యుద్ధం సాగుతోందని అన్నారు. రేవంత్ రెడ్డి దుర్యోధనుని పాత్ర పోషిస్తూ కుట్రలు చేస్తూ ఉంటే..ఈ ప్రాంత ప్రజలు న్యాయం కోసం పాండవుల పోరాడుతున్నారని తెలిపారు. ఎప్పుడు ఊరు కూడా దాటని లగచర్ల గిరిజన మహిళలు ఢిల్లీకి చేరుకొని ఎస్సీ ఎస్టీ కమిషన్ల ముందు తమ వాదనలను వినిపించారని గుర్తు చేశారు.లగచర్ల భూములలో తొండలు కూడా గుడ్లు పెట్టవు అన్న ముఖ్యమంత్రి..ఒకసారి కండ్లరా చూడు పచ్చని పంటలతో ఆ భూములన్నీ కళకళలాడుతున్నాయని ఏద్దేవా చేశారు.60 నుండి 70 లక్షలు ఎకరా పలికే ఆ భూములను 10 లక్షలకు తీసుకునేందుకు కుట్రలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అడ్డుకుంటే 70 మంది పై కేసులు పెట్టారని,వారిలో కాంగ్రెస్,బీజేపీ వారిని తప్పించి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు మొత్తం 40 మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై కేసులు పెట్టి.. 40 రోజులకు పైగా జైలుకు పంపారని గుర్తు చేశారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలంతా ఇప్పుడు కసిగా ఉన్నారని,ఎప్పుడు ఎన్నికలు వస్తాయా..ఎప్పుడు రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పి.. సొంత నియోజకవర్గం అచ్చంపేటకు పంపడానికి సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు.వచ్చే ఎన్నికలు అన్నింటిలోనూ అధికార కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**రేవంత్..కొడంగల్‌లో ఓడించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా..!**

కోస్గిలో నేను రైతు నిరసన దీక్షకు వెళ్తున్నానా లేక కొడంగల్ లో ఉప ఎన్నిక వచ్చి రేవంత్ రెడ్డి ఓడిపోయి పట్నం నరేందర్ రెడ్డి గెలిచాక చేసే విజయోత్సవ ర్యాలీకి వచ్చునా అన్నట్టుగా ఉంది... రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలి.. 50 వేల ఓట్ల మెజారిటీతో పట్నం నరేందర్ రెడ్డి గెలవడం ఖాయం.. అలా గెలవకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా..” అని చాలెంజ్ చేశారు. అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్దాన్ని తలపించేలా రేవంత్ రెడ్డి అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. తన మనుషులకు వేల కోట్ల విలువైన భూములను దోచిపెట్టడానికే లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటి పెట్టిండన్నారు

**లగచర్ల బాధిత మహిళ బిడ్డకు నామకరణం...!**

లగచర్ల బాధిత మహిళ జ్యోతి బిడ్డకు ‘భూమి నాయక్’ అని నామకరణం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఒకవైపు కడుపులో ఉన్న బిడ్డ ఆగమైతదని బుగులైనా%ౌ%మరోవైపు కాంగ్రెస్ సర్కార్ తన భర్తను అన్యాయంగా జైల్లో పెట్టి చిత్ర హింసలు పెడుతున్నా..అన్నిటినీ దిగమింగి, బీఆర్ఎస్ పార్టీ సహకారంతో న్యాయం కోసం కొట్లాడింన్నారు.ఢిల్లీ దాకా పోయింది%ౌ%కర్కశ కాంగ్రెస్ సర్కార్ పై విజయం సాధించిందన్నారు. తన భర్తను జైలు నుండి బయటకు తెచ్చుకుంది.. బిడ్డకు జన్మనిచ్చింది.. వీర వనిత లగచర్ల జ్యోతి అని కొనియాడారు. చిన్నారిని ఎత్తుకున్న కేటీఆర్.. భూమి నాయక్ అని పేరు పెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి,డాక్టర్ సి లక్ష్మారెడ్డి,మహమూద్ అలీ,సత్యవతి రాథోడ్,సబితా ఇంద్రారెడ్డి,వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ఎస్ రాజేందర్ రెడ్డి,చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకున్నాం

### మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో తాము ఎప్పుడు ముందుంటామని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో గల అశోక్ లివియానో గేటెడ్ కమ్యూనిటీకి మంచినీటి సరఫరా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చి మంచినీటి సరఫరాను పూజలు చేసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్వేతాకిరణ్‌కుమార్, హెచ్ఎండబ్ల్యుఎస్ జీఎం మహేందర్‌నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మినారాయణ, అహ్మద్ షా ఖాన్, ముత్యాలు, అశోక్ లివియానో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ లివియానో గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ కౌన్సిలర్ శ్వేతాకిరణ్, జలమండలి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దలకు కూడా బీసీజీ టీకాలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ శివరాం పల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే నిర్వహించారు . బీసీజీ టీకా వ్యాప్తిపై ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది. చిన్న పిల్లలకు ఇచ్చే BCG టీకాను ఇప్పుడు పెద్దలకు కూడా ఇవ్వడం ద్వారా క్షయ వ్యాధి (టీబీ ) నుండి రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సర్వే చేపట్టింది. ఈ కార్యక్రమంలో 60 ఏళ్లు పైబడినవారు, డయాబెటిస్ ఉన్నవారు, పొగ త్రాగేవారు, టీబీ కుటుంబ సభ్యులైన వారు అర్హులుగా పరిగణించబడుతున్నారు. రిస్క్ గ్రూప్ వ్యక్తులను గుర్తించి, వారిలో బీసీజీ టీకా వేసే చర్యలు చేపట్టారన్నారు. “టీబీ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి – బీసీజీ టీకా రక్షణ కల్పిస్తుంది” అనే సందేశంతో ఆరోగ్య శాఖ ప్రజలకు అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ రహీం, నరేష్ పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ కే ఎస్ కే పబ్లిక్ హెల్త్ స్టాఫ్ భాగ్యలక్ష్మి, శిల్ప, జ్యోతి, లక్ష్మి . ఆషా వర్కర్లు చెన్నమ్మ, సారథి, అంబికా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సన్మానించిన మణికొండ బీఆర్ఎస్ నాయకులు.






**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొడంగల్ రైతు దీక్షకు భారీ ఎత్తున తరలివెళ్లారు. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు కొడంగల్‌లో జరగనున్న రైతు దీక్షకు మద్దతుగా ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతున్న సందర్భంగా తెలంగాణ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్‌రెడ్డిల పిలుపు మేరకు తరలివెళ్లారు. మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో నెక్నాంపూర్ స్కూల్ నుంచి బయలుదేరి అప్పా జంక్షన్ వద్ద కేటీఆర్‌ను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్‌రావు, గోరుకంటి విఠల్, బండమీద మల్లేష్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మాల్యాద్రినాయుడు, బుద్దోల్ బాబు, శ్రీబాబు, సుమన్, భానుచందర్, దిలీప్, ఆరీఫ్, మొహ్మద్, సుమనలిని, మోనిష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి పరామర్శించారు.

## ప్రమాదవశాత్తు నిర్మాణంలో భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి..

**బాలానగర్, ఫిబ్రవరి 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ నైపర్ క్యాంపస్‌లో బాలానగర్ ఉన్న భవనం వెనుక వైపు కొత్తగా నిర్మాణంలో ఉన్న భవనంలో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. ఈ మేరకు బాలానగర్ సీఐ నరసింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన నుపేంద్ర నిపానే (45) పరిశ్రమలో సెంట్రింగ్ పని చేస్తున్నాడు. సంజయ్ చౌక్, మెహందీవాడ, వారసోని, బాలాఘాట్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంతస్తు స్లాబ్ వర్క్‌లో పనిచేస్తుండగా, ప్రమాదవశాత్తు 3వ అంతస్తు నుండి 1వ అంతస్తు స్లాబ్‌పైకి పడిపోవడంతో తలపై గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




## ఆపదలో ఉన్న మహిళకు ఆర్థిక సహాయం అందజేసిన మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని ఫౌండేసన్ సభ్యులు వెల్లడించారు. ఇటీవల మణికొండ మున్సిపాలిటీలో బస్సులో ప్రయాణిస్తూ స్పీడ్ బ్రేకర్ మూలంగా ప్రమాదంలో సుజాత అనే నిరుపేద మహిళ తీవ్రంగా గాయపడి వెన్నుపాము ఎముక విరగడం జరిగిందన్నారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారన్నారు. ఆసుపత్రి ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉందని మణికొండ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ ద్వారా తెలుసుకోని మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు కొంత మంది మానవతా భావంతో ముందుకు వచ్చి తగినంత ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఆ మహిళ ఆసుపత్రి ఖర్చులు, మందులకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించమన్నారు. తనకు ఆదపలో అండగా నిలిచిన మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండకల రామకృష్ణారెడ్డి, కూచికుల్ల నరేందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, పి.సైదిరెడ్డి, కె.రామిరెడ్డి, గణేష్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, జి.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లగూడలో భారీ కూల్చివేతలు

### రహదారి అక్రమణల తొలగింపు పై బిజెఎంసి టౌన్లోనింగ్ అధికారుల ఉక్కు పాదం.

### భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కూల్చివేతలు.

### టౌన్ప్లైనింగ్ కూల్చివేతలను తప్పుబట్టిన మాజీమంత్రి హరీష్ రావు.





**గండిపేట్(క్రైం మిర్రర్):** బంగ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు రహదారి అక్రమణల పై ఉక్కుపాదం మోపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రధానమార్గం హైదరాబాద్ పరిగి రహదారి పై భారీ కూల్చివేతలు చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు చేపట్టిన రహదారి ఫుట్ పాత్ అక్రమణల కూల్చివేతలను స్థానికులుఏ అడ్డుకునే ప్రయత్నాలు చేసిన అధికారులు తమ పని తాము కానిచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు సైతం సంఘటన స్థలానికి చేరుకుని అధికారుల తీరును ఎండగట్టే ప్రయత్నం చేయగా, టౌన్ ప్లానింగ్ అధికారులు రహదారి అక్రమణలు జరిగిన వివరాలను ఆయన వివరించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీస్ బందోబస్తు నడుమ ఆయా అక్రమణలను నేట్టం చేశారు. వివరాల్లోకి విళితే... కార్పొరేషన్ పరిధిలోని ఆరెమైసమ్మ దేవాయలం మీదుగా ఉన్న ప్రధాన రోడ్డు నిత్యం వాహనాల రాకపోకలతో బిజీగా ఉంటుంది. కొన్ని చోట్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతునే ఉంటాయి. దీంతో అధికారులు ట్రాఫిక్ సమస్య నిర్మూలనతో పాటు స్థానిక ప్రజలకు ఇబ్బందులు పడకుండా ఉండేలా టౌన్ నింగ్ అధికారులు సర్వే నిర్వహించారు. టిప్పుఖాన్ బ్రిడ్జి నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ కూడలి వరకు ఉన్న పలు ఫుట్పాత్,రహదారి అక్రమణలు గుర్తించారు. దాంతో సోమవారం భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు ప్రారంభించారు. ఉదయం 10గలకు ప్రారంభించిన కూల్చివేతల్లో పలు దుకాణ సముదాయాల ముందు ఉన్న షెడ్లను తొలగించారు. ఫుట్పాత్, రహదారిని అక్రమించి నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేశారు. సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగిన కూల్చివేతలు రహదారి ఒక పై మాత్రమే పూర్తి అయినట్లు బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మరో వైపు కూల్చివేతలు మంగళవారం తిరిగి చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.





## ప్రజావాణిలో ఆరు పిర్యాదులు

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆరు ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు. విద్యుత్, ఇంజనీరింగ్, టౌన్ప్లానింగ్లకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని వాటిని సంబంధిత అధికారులకు సిపారస్సు చేశామని త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## స్ట్రీట్ లైట్స్ మెయింటెనెన్స్ నిర్వహణలో జాప్యం వద్దు

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్-చార్జీ, మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): స్ట్రీట్ లైట్స్ మెయింటెనెన్స్ నిర్వహణలో జాప్యం వద్దు అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జీ, మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి సూచించారు. సోమవారం కాటేదాన్లోని తన కార్యాలయంలో డార్క్ స్ట్రీట్ లైట్ ఇన్స్పెక్టర్, మెయిటెనెన్స్ టీమ్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చాలా సమస్యలు ఉన్నాయన్నారు. మెయింటెనెన్స్ కూడా చాలా తగ్గిపోయిందని, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనేక ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్స్ పని చేయకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీమ్ను పెంచాలని డిఈ రామారావును కోరారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని, కంప్లైంట్స్ ఫాలో అప్ చేయాలని సూచించారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్ట్రీట్ లైట్ డిపార్ట్మెంట్ డిఈ రామారావు, స్ట్రీట్ లైట్ ఇన్స్పెక్టర్ పోలజు సురేందర్, ఈఈఎస్ఎల్ మహేందర్రెడ్డి, ఐఎఫ్ఎస్ఎల్ శ్రీకాంత్, ఐఎఫ్ఎస్ఎల్ ఇంజనీర్ నర్సింగ్, భారత్, జీహెచ్ఎంసీ స్ట్రీట్ లైట్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు





**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపచేయడంలో కృషి చేసినందుకుగాను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్లపల్లి నరేందర్, మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్, విగ్నేష్, ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుడ్డు ఆకాష్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి హర్ష తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్పూర్కు చేరిన శ్రీశ్రీశ్రీ సాంగ సపరివార సమేత శ్రీశివరామకృష్ణ దేవతామూర్తులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** కిస్మత్పూర్లోని చారిత్రక శ్రీకృష్ణ దేవాలయ ప్రాంగాణ భక్తపారవశ్యాన్ని చాటింది. ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా గర్భాలయాల నిర్మాణ పనులు పూర్తి కావడంతో విగ్రహ మూర్తుల ప్రతిష్టాపన మహోత్సవానికి ఆలయ కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా శిల్పాలయంలో తయారు చేయించిన విగ్రహాలను ఆలయ కమిటీ భక్త బృంధం ప్రత్యేక వాహనంలో తీసుకువచ్చారు. కిస్మత్పూర్ బిడ్జి వద్దకు చేరుకున్న విగ్రహాల వాహనానికి ప్రత్యేక పూజలు చేసిన భక్త జనం గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా భజనలతో ఆలయానికి చేర్చారు. అనంతరం మండలి మాజీ చైర్మన్ కె. స్వామిగౌడ్, శ్రీ కృష్ణ దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు విగ్రహ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయం, శివాలయం, రామాలయాలలో విగ్రహాలు, యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది. శ్రీశ్రీశ్రీ సాంగ సపరివార సమేత శ్రీ శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాటు సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీస్వామి వారి కరకమలములచే యంత్రప్రతిష్ట ఉంటుందని తెలిపారు.



## వీధి కుక్కల నియంత్రణకు స్టెరిలైజేషన్

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో వీధి కుక్కల పెరుగుదలను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం నుంచి అమలులోకి వచ్చిన ఈ కార్యక్రమాన్ని స్వతంత్ర సంస్థ సహకారంతో చేపట్టారు.ఇటీవల కాలంలో వీధి కుక్కల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో, మున్సిపాలిటీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన కమిషనర్ ఎండీ. యూసుఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు స్టెరిలైజేషన్ చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక బృందాలు కుక్కలను పట్టుకుని, నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టెరిలైజేషన్ కేంద్రానికి తరలించాయి. అక్కడ కుక్కలకు శస్త్రచికిత్స చేసి, అవసరమైన టీకాలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీధి కుక్కలతో పాటు, పెంపుడు కుక్కలకూ స్టెరిలైజేషన్ చేయనున్నారు. స్టెరిలైజేషన్ వల్ల కుక్కలు మరింత ఉద్రేకానికి గురికావని, కరిచే ప్రమాదం తగ్గుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.






## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 10, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి)::** గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లింగోజీ గూడెం బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయస్సు సుమారు 35 నుండి 45 సంవత్సరాలు గల వ్యక్తి 2025 ఫిబ్రవరి 10న, సుమారు 03:00 గంటలకు లింగోజీగూడెం బ్రిడ్జి క్రింద నుండి నడుచుకుంటూ దివిస్ వైపు వెళుతుండగా మార్గమధ్యలో తొర్పునూరి వెంకటేష్ ఇంటి వద్దకు చేరుకునే సరికి మూర్ఛ రావడంతో క్రింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని ఆధారాలు తెలియరాలేదు. అతని వద్ద ఎలాంటి అడ్రస్ వివరాలు లభించలేదన్నారు. వివరాలు తెలిసినవారు 8712662744, 8712662481, 8712662503 నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్, క్రైమ్ ఇన్స్పెక్టర్ కనకటి యాదగిరి తెలిపారు.



# ఆరిపోయే దీపంలా కేటీఆర్ మాటలు...!

- కేటీఆర్‌కు రేవంత్ అక్కర్లేదు..నేను చాలు..!
- పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడు కొడంగల్ పట్టించుకోలే..!
- కేసీఆర్ చేసింది రుణమాఫీ కాదు..వడ్డీ మాఫీ...!
- కాంగ్రెస్ ఏడాదిలో కొడంగల్ అభివృద్ధి కోసం రూ. 6.128 కోట్లు కేటాయింపు...!
- కేటీఆర్‌కు దమ్ముంటే ధైర్యం ఉంటే కొడంగల్ లో ఒక బీఆర్ఎస్ జెడ్పీటీసీ లేదా ఎంపీపీ గెలిపించు..!
- సీఎం రేవంత్ రెడ్డి పైన మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు...!
- ముందు కేటీఆర్ సిరిసిల్లలో రాజీనామా చేసిన కేకే.. మహేందర్ రెడ్డిలపై గెలువు చూద్దాం...!
- కేటీఆర్ పై ఘాటు వ్యాఖ్యలు చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..!




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కేటీఆర్‌కు దమ్ముంటే ధైర్యం ఉంటే కొడంగల్ లో ఒక బీఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీని,ఎంపీపీని గెలిపించుకోని చూపించు..రాజీనామా కు మా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అవసరం లేదు..నేను సిద్ధంగా ఉన్నానని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కేటీఆర్ పై మండిపడ్డారు. కేటీఆర్ సవాళ్‌కు పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సోమవారం ఘాటుగా స్పందించి మాట్లాడారు.గతంలో నేను కేటీఆర్,హరీష్ రావు కు అసెంబ్లీలోనే రాజీనామా సవాల్ విసిరానని రాజీనామా పైన కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు స్పందించలేదని అన్నారు.కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మా అభ్యర్థులు కేకే,మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకుంటామని ధీమావ్యక్తం చేశారు.ఆరిపోయే దీపం లా కేటీఆర్ మాట్లాడుతున్నారని,జైలుకు పోతామన్న భయంతోనే ఊక దంపుడు ఉపన్యాసాలు చేస్తున్నాడని ఏద్దేవా చేశారు.హైదరాబాద్ నుంచి మనుషులను తీసుకెళ్లి దారి పొడువునా కేటీఆర్ షో చేస్తున్నాడని,పగటి వేషగాడి లా కేటీఆర్ మాటలున్నాయని విమర్శించారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ నాడు కొడంగల్ ను పట్టించుకోలేదని,లక్ష రూపాయల రుణమాఫీ కూడా సరిగా చేయకుండా రైతులను దగా చేశారని ఆరోపించారు.కొడంగల్ యువతకు ఉపాధి కల్పించడం కోసం పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ దుష్ప్రచారం చేసిందని మండిపడ్డారు.కలెక్టర్ ను చంపించడానికి సురేష్ అనే వ్యక్తితో ప్రయత్నం చేయించారని చెప్పారు.పారిశ్రామిక వాడ కోసం భూములు ఇవ్వడానికి రైతులు స్వచ్ఛందంగా లేఖలు ఇస్తున్నారని,భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి 20 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నామన్నారు.అసైన్డ్ భూములకు కూడా ఎకరానికి 20 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నారని చెప్పారు.ప్రతి రైతు కు అభివృద్ధి చేసిన 150 గజాల ప్లాట్ ఇస్తున్నామని,దీని వల్ల 15 లక్షలు భూములు ఇస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాం..కుటుంబానికో ఉద్యోగం ఇస్తున్నామని అన్నారు.కొడంగల్ కు ఇప్పటికే మెడికల్ కాలేజ్ మంజూరు అయిందని .. ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేశామని చెప్పారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేశామని,కొడంగల్ అభివృద్ధి కోసం 6,128 కోట్ల రూపాయలను కేటాయించామని అన్నారు.కొడంగల్ లో మా రేవంత్ రెడ్డిని ఓడించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో అనేక శిలాఫలకాలు వేసి వదిలేసిందని విమర్శలు చేశారు.బీఆర్ఎస్ హయాంలో మా జిల్లాలో ఒక డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని,ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని ఏద్దేవా చేశారు.45 వేల కోట్లతో ఒకే రోజు నాలుగు పథకాలను మా ప్రభుత్వం తీసుకువచ్చిందని ధీమా వ్యక్తం చేశారు.కేటీఆర్ ఎప్పుడు జైలుకు పోతాడో తెలియదని,కేటీఆర్ చెల్లెలు ఇప్పటికే తీహార్ జైలుకు పోయి వచ్చిందని విమర్శించారు.కేటీఆర్ పైన ఎసీబీ, ఈడీ విచారణ జరుగుతోందని,కేటీఆర్ అబద్దాల పుట్ట అంటూ మండిపడ్డారు.మా సీఎం రేవంత్ రెడ్డి పైన మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కు లేదన్నారు.నా నియెజకవర్గంలో రుణమాఫీ పైన నేను ఛాలెంజ్ చేస్తే కేటీఆర్ నోరు మెదపలేదని,కేసీఆర్ చేసింది రుణమాఫీ కాదు.. వడ్డీ మాఫీ. పదేళ్లు రేషన్ కార్డులు ఇవ్వకుండా.. ఉప ఎన్నికలు ఉన్న చోట మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారు.వ్యవసాయం చేసే భూములకు రైతు భరోసా ఇస్తున్నాం. ఒక ఎకరం వరకు రైతు భరోసా పడింది. త్వరలో సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. పరిగి,వికారాబాద్,తాండూరు లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు.. ఒక్క రేషన్ కార్డు ఇచ్చినట్లు చూపించండి.కేటీఆర్ కి రేవంత్ రెడ్డి అవసరం లేదు.. రామ్మోహన్ రెడ్డి చాలు.సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా కేటీఆర్ చేసి. ఎవరి పాలన బాగుందో ప్రజలు చెబుతారు. దమ్ముంటే రాజీనామా చెయ్యి ప్రజలు చెబుతారు. కొడంగల్ అభివృద్ధి చూసి కేటీఆర్ కండ్లు మండుతున్నాయి. కేటీఆర్ కి దమ్ముంటే సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.కొడంగల్ లో నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పకుండా.. రైతులను రెచ్చగొడుతున్నారు" అని మండిపడ్డారు.

## దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం – షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశం

**మిర్యాలగూడ (దామరచర్ల), క్రైమ్ మిర్రర్ ఫిబ్రవరి 10:** దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి తనిఖీ నిర్వహించిన కలెక్టర్, ఆసుపత్రిలో 24 గంటల సేవలు అందించాల్సిన సిబ్బంది గైర్హాజరుగా ఉండటాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.డ్యూటీ డాక్టర్, ఏఎన్ఎం, ఆయుష్ డాక్టర్ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి రిజిస్టర్లు పరిశీలించి మందుల నిల్వలు తనిఖీ చేశారు. కొన్ని మందులు శీతలీకరణ అవసరమైనవి ఫ్రీజర్‌లో నిల్వ చేయకపోవడంతో వాటిపై ఫంగస్ ఏర్పడినట్టు గుర్తించారు. దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట దామరచర్ల తహసీల్దార్ జవహర్లాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

# మొండి బకాయిదారులపై మున్సిపల్ ఆక్రమణ మోత






**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దె బకాయిలు చెల్లించని దుకాణదారులపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. సోమవారం, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ఆదేశాల మేరకు, బకాయిలు చెల్లించని 8 దుకాణాలకు అధికారులు సీలు వేశారు.కాంప్లెక్స్‌లోని దుకాణం నంబర్లు 5, 6, 13, 15, 45, 59, 74, 75 ఈ చర్యకు గురయ్యాయి. వీరు గత 10 నుండి 20 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో, మొత్తం రూ. 10,29,170 బకాయి ఉన్నట్లు అధికారులు తెలిపారు. అత్యధిక బకాయితో ఉన్న షాపు నంబర్ 45 దుకాణదారుడు రూ. 1,99,395 బకాయి పెట్టినట్టు నిర్ధారణ అయ్యింది.ఇంకా చాలా మంది అద్దె బకాయిదారులు ఉన్నట్లు గుర్తించిన అధికారులు, ఇప్పటికే నోటీసులు ఇచ్చిన దుకాణాలకు కూడా త్వరలో సీలు వేసే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు.దుకాణాల సీజ్ కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సాజి,జూనియర్ అసిస్టెంట్ ఎండి. మాజిద్,బిల్ కలెక్టర్ శ్రీనులు పాల్గొన్నారు.అధికారులు హెచ్చరిక చేస్తూ, అద్దెలను సకాలంలో చెల్లించాలని, లేదంటే మరింత కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# శ్రీ శ్రీ ఆంధోళ్ మైసమ్మ జలసాధన సమితి సమావేశం

**తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి**



చౌటుప్పల్ ఫిబ్రవరి 10, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): శ్రీ శ్రీ ఆంధోళ్ మైసమ్మ జల సాధన సమితి ఆధ్వర్యంలో ఎల్లగిరి క్రాస్ రోడ్డు రిక్కల నిర్మలసర్సిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎల్లగిరి, కైతాపురం, ఎల్లంబావి, అంతమ్మ గూడెం,కొయ్యలగూడెం, మల్కాపురం, తూప్రాన్ పేట్ గ్రామాల రైతులు,రైతు కూలీలు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. సబ్బండ వర్గాల ప్రజలు కరువులో ఉన్న ప్రాంతానికి సాగు నీరు తేవడమే ధ్యేయంగా ఈ ప్రాంతములోని చెరువులు, కుంటల్లో నీరు లేక ఈ ప్రాంతం అంత ఎడారిగా మారుతుందన్నారు. ఇదేవిధంగా ఉంటే మునుముందు త్రాగడానికి నీరు దొరకక మనుషులకే కాకుండా పశు, పక్షులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఉన్న కాస్త సాగు చేసిన వరి పంట ఎండలకు బోర్లు ఎండిపోయి, రైతులు దిక్కుతోచని స్థితిలో బోరున విలపిస్తున్నారని అన్నారు. శాంతియుతంగా ప్రభుత్వాన్ని ఒప్పించి సాగు నీళ్ళు సాధించాలి అని రైతులు, రైతు కూలీలు ఏకతాటి పైకి వచ్చారని తెలిపారు. ఈ సమావేశం లో వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, సుమారు 200 మంది రైతులు వ్యవసాయం పై ఆధార పడిన వారు పాల్గొన్నారు.




## లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవనంలో సోమవారం లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో అతిపెద్ద రెండవ జాతరగా లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర విశేష ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. ఈ మహోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని చెప్పారు.భక్తుల విశ్వాసం అద్భుతమైందని, వారిని అందరిని సౌకర్యంగా జాతరలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, గౌరవ సలహాదారు గుండె బోయిన నాగేశ్వరరావు యాదవ్, బీజేపీ నాయకులు బంటు సైదులు, పబ్బతి కోటయ్య, బీసీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు యాదవ్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాస రాజు జయరాజు, తెలంగాణ యాదవ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు అంజి యాదవ్, కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, యువజన సంఘం నాయకులు లింగరాజు, వెంకన్న, రాజు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.


## అడవిదేవులపల్లి మండల పరిషత్‌లో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన




**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితాను సోమవారం ప్రజలకు ప్రదర్శించినట్లు ఎంపీడీఓ మాతంగి రమేష్ తెలిపారు.ఈ జాబితాపై అభ్యంతరాలు ఉన్నవారు సంబంధిత అధికారులకు విశేషయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు అమీర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సీఓ ఉమ మహేశ్వరరావు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగరాజన్ పై దాడి దురదృష్టకరం....!

**చేవెళ్ల ఎమ్మెల్యేకాలే యాదయ్య...!**



**క్రైమ్ మిర్రర్/ చేవెళ్ల:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరి బాలాజీ దేవస్థానంలో ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ%% ఆలయాలను పరిరక్షించి భక్తులకు ప్రతినిత్యం సేవలందిస్తూ నిత్యం దేవుని సేవలో ఉంటున్న వారిపై అగంతకులు ఇలాంటి దాడులు చేయడం బాధాకరమని అన్నారు. ఇది అత్యంత దుర్మార్గమని, ఇలాంటి చర్యలు చేపడుతున్న వారు ఎంతటి వారైనా కఠిన శిక్షలు పడేలా చూస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన టువంటి చిలుకూరి బాలాజీ దేవస్థానం హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉన్న చిలుకూరు బాలాజీ దేవాలయంలో ఉన్న దేవాలయ ప్రధాన అర్చకులు సీ ఎస్ రంగరాజన్ పై దాడి చేయడం పట్ల వారు తీవ్రంగా మండిపడ్డారు. హిందూ ధర్మం కోసం పాటుపడే వ్యక్తి రంగరాజన్ పైన దాడి చేయడం అత్యంత దుర్మార్గమని రాముడు పేరు చెప్పుకొని కొంతమంది మూర్ఖులు ఇలాంటి దాడులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేవుని సేవలో ఉన్నటువంటి అర్చకులు పై దాడి చేసి వారిని భయభ్రాంతులకు గురి చేసినటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టే విధంగా చూస్తామని ఆయన తెలిపారు.




# ల్యాండ్‌లైన్ ఫోన్ వాడుతున్నారా..?
## ట్రాయ్ తెచ్చిన కొత్త యూజర్ విధానం తెలుసా..?

మీరు ఇంట్లో, ఆఫీసుల్లో ల్యాండ్‌లైన్ ఫోన్‌ను వినియోగిస్తున్న వారంతా ఈ సమాచారం తెలుసుకోవాల్సిందే. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఇందులో ల్యాండ్‌లైన్ నెంబర్ల డయలింగ్ సిస్టమ్‌ను మార్చనున్నది. కొత్త ప్లాన్ ప్రకారం.. ఫిక్స్‌డ్‌లైన్ నుంచి లోకల్ కాల్ చేసేందుకు పది అంకెల నంబర్‌ను డయల్ చేయాల్సి ఉంటుంది. దాంతో ల్యాండ్‌లైన్ నెంబర్లు సైతం మొబైల్ నెంబర్ల తరహాలో మారబోతున్నాయి. ప్రస్తుతం వినియోగించని ఫోన్ నంబర్లను.. అందుబాటులో ఉన్న వనరులను సరిగ్గా ఉపయోగించుకునేందుకు ఎస్‌టీడీ కోడ్ వ్యవస్థను రద్దు చేయాలని ట్రాయ్ ప్రభుత్వానికి సూచించింది.

# యూట్యూబర్‌పై సెబీ కన్నెర్ర: ఎవరీ అస్మితా పటేల్?

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆరు సంస్థలను నిషేధించింది. రిజిస్ట్రేషన్ లేకుండా ఇన్వెస్ట్‌మెంట్ సలహాలు ఇచ్చి, కోర్సులు నిర్వహించి పెట్టుబడిదారుల నుంచి డబ్బులు సేకరించిన కారణంగానే సెబీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో గ్లోబల్ స్కూల్ ఆఫ్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ 'అస్మితా పటేల్' కూడా ఉన్నారు. అస్మితా పటేల్ పెట్టుబడికి సంబంధించిన టిప్స్ చెబుతూ.. కోర్సులు నేర్చుకునే వారి దగ్గర నుంచి భారీగానే వసూలు చేసింది. ఈమె టిప్స్ విన్న పెట్టుబడిదారులు నష్టాలను చవిచూశారు. దీంతో చాలామంది ఇన్వెస్టర్లు వరుసగా ఫిర్యాదులు చేయడం మొదలు పెట్టారు. దీంతో సెబీ రంగంలోకి దిగింది. టిప్స్ పేరుతో అస్మితా పటేల్ సుమారు రూ. 104 కోట్ల కంటే ఎక్కువ సంపాదించినట్లు సమాచారం. ఈ విషయాలు సెబీ విచారణలో తేలాయి. కోర్సు ఫీజుల కింద ఇన్వెస్టర్లు, స్టూడెంట్స్ నుంచి సేకరించిన రూ.53 కోట్లు.. సంబంధిత ఇన్వెస్టర్లకు తిరిగి ఇచ్చేయాలని సెబీ ఆదేశించింది.



# 5జీ కోసం బీఎస్ఎన్ఎల్ ప్లాన్
## జియో, ఎయిర్‌టెల్‌కు పోటీ!?




భారతదేశంలో జియో, ఎయిర్‌టెల్ వంటి టెలికాం ఆపరేటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వీటికి గట్టి పోటీ ఇవ్వడానికి, యూజర్లకు మెరుగైన సేవలు అందించడానికి 'భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్' సిద్ధమైంది. దేశంలో నాల్గవ అతిపెద్ద టెలికాం ఆపరేటర్.. 'బీఎస్ఎన్ఎల్' దేశవ్యాప్తంగా మెరుగైన సేవలను అందించడానికి తన నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది. ఈ కంపెనీ ఇప్పటికే 65,000 4జీ సైట్‌లను ఏర్పాటు చేసింది. ఇటీవల కేరళలో కూడా 5,000 కొత్త సైట్‌లను జోడించింది. కంపెనీ దేశం అంతటా మొత్తం ఒక లక్ష 4%+% సైట్‌లను చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేస్తోంది. బీఎస్ఎన్ఎల్ ప్రపంచంలోనే అత్యంత సరసమైన 4+ టారిఫ్‌లను అందించడంలో ప్రసిద్ధి చెందింది. అయితే కనెక్టివిటీని మెరుగుపరచడానికి, కంపెనీ వివిధ ప్రాంతాలలో కొత్త సైట్ ఇన్‌స్టాలేషన్‌లను చురుకుగా ప్లాన్ చేస్తోంది. కంపెనీ ఒక లక్ష 4జీ సైట్ లక్ష్యాన్ని పూర్తి చేసిన తర్వాత.. 5+ నెట్‌వర్క్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. బీఎస్ఎన్ఎల్ తన 4జీ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయడానికి.. 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' సహకరిస్తోంది. కంపెనీ తన ప్రస్తుత 4జీ మౌలిక సదుపాయాలను సాఫ్ట్‌వేర్ అప్డేట్స్ ద్వారా 5జీగా మార్చాలని యోచిస్తోంది. ఎయిర్‌టెల్ మాదిరిగానే కంపెనీ భారతదేశం అంతటా 5జీ నాన్ స్టాండలోన్ టెక్నాలజీని కూడా విడుదల చేయడానికి యోచిస్తోంది. బీఎస్ఎన్ఎల్ 5జీ స్టాండలోన్ టెక్నాలజీని పరీక్షిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో 5 + టెస్టింగ్ జరుగుతోంది. ఇవన్నీ సవ్యంగా జరిగితే.. ఇంటర్నెట్ సేవలు మరింత చౌకగా లభిస్తాయి. ఇదే జరిగితే జియో, ఎయిర్‌టెల్ యూజర్లు కూడా బీఎస్ఎన్ఎల్ వైపు తిరిగే అవకాశం ఉంది. మొత్తం మీద కంపెనీ తన నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంలో మాత్రమే కాకుండా.. దేశవ్యాప్తంగా వినియోగదారులకు వేగవంతమైన కనెక్టివిటీని తీసుకురావడానికి కృషి చేస్తోంది.



# ఒక్క రోజే బ్రేక్.. మళ్లీ పైకి లేచిన పసిడి!

దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. క్రితం రోజున పెరుగుదలకు బ్రేకిచ్చిన పసిడి ధరలు నేడు స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం. ఇది చదివారా? రతన్ టాటా వీలునామాలో ఊహించని పేరు.. రూ.500 కోట్ల ఆస్తి ఆయనకే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 79,450, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 86,670 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ. 150, రూ. 160 చొప్పున పెరిగాయి.

# స్కోడా ఈవీ వస్తోంది.. అదిరిపోయే రేంజ్!

వాహన తయారీ సంస్థ స్కోడా ఇండియా నుంచి తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈ ఏడాదే వస్తోంది. సెప్టెంబర్ కల్లా భారతీయ రోడ్లపై స్కోడా ఎన్యాక్ (%వానిశీఖు జుఅఖున%) పరుగు తీయనుంది. తొలుత పూర్తిగా తయారైన కారును భారత్‌కు దిగుమతి చేస్తారు. 63, 82 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్స్‌తో రూపుదిద్దుకుంది.


**పర్ఫార్మెన్స్, రేంజ్**

ఎన్యాక్ అధునాతన ఎలక్ట్రిక్ మోటార్లతో థ్రిల్లింగ్ పర్ఫార్మెన్స్ ఇస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాలు తక్షణ టార్క్‌ను అందిస్తాయి. ఎన్యాక్ ఆకట్టుకునే రేంజ్ కలిగి ఉంది. ఒకసారి చార్జింగ్‌తో బ్యాటరీని బట్టి 439%-%597 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ తెలిపింది. టాప్ స్పీడ్ గంటకు 180 కిలోమీటర్లు. గంటకు 100 కి.మీ. వేగాన్ని 6.7 సెకన్లలో అందుకుంటుంది. 30 ని. చార్జింగ్ 10 నుంచి 80 శాతానికి చేరుతుంది.

**డిజైన్, స్టైల్**

ఎన్యాక్ దృఢమైన లైన్లు, ఉల్లాసమైన ఆకారాలను కలిగి ఉంటుంది. సిగ్నేచర్ స్కోడా గ్రిల్, ఎలక్ట్రిక్ ఓరియెంటెడ్ రీమేక్ అయినప్పటికీ, ఇప్పటికీ దాని ఐకానిక్ ఫీచర్‌ను కలిగి ఉంది. సొగసైన ఎల్ఈడీ హెడ్‌లైట్లు, వంపులు ఆధునిక లుక్ అందిస్తాయి.






# ఏఐ స్వీకరణలో పెద్ద కంపెనీలే ముందంజ

లాభాలను మెరుగుపరచుకోవడానికి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్, సైబర్‌సెక్యూరిటీ సొల్యూషన్స్ వంటి నూతన తరం సాంకేతికతను వినియోగించడంలో పెద్ద కార్పొరేట్‌లు ముందుంటాయని సీపీఏ ఆస్ట్రేలియా నివేదిక వివరించింది. 'కొత్త సాంకేతికతలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. వీటి వినియోగం వల్ల కంపెనీలకు సైబర్ భద్రత, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో, ఉద్యోగుల నైపుణ్యాలు, సంతృప్తిని పెంపొందించడంలో దోహదం చేస్తుంది. సవాళ్లను ఎదుర్కోవడంలో సాయపడుతుంది. ఉద్గారాల పర్యవేక్షణ, సరఫరా వ్యవస్థ పారదర్శకతను మెరుగుపరచడానికి, వాటాదారులతో సమర్థవంతంగా నిమగ్న మవ్వడానికి సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించడంపై కంపెనీలు దృష్టి పెట్టాలి. ఇది కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడమే కాకుండా అభివృద్ధి చెందుతున్న నియంత్రణ అవసరాలకు అనుగుణంగా ప్రమాణాలను పాటించేందుకు కూడా సహాయపడుతుంది.

# టెక్నాలజీ అద్భుతం.. ఎగిరే ఓడ: చూశారా?



ఇప్పటికే ఎగిరే కార్లు వచ్చేశాయి. వాటి వరుసలోనే తాజాగా ఎగిరే ఓడలు కూడా వచ్చేశాయి. సముద్రం మీదుగా రవాణా చేయటానికి ఉపయోగించే ఓడలు, ఇప్పుడు గాలిలో ఎగురుతూ ప్రయాణం చేస్తాయి. ది ఫ్లయింగ్ షిప్ కంపెనీ వింగ్‌టిప్స్ రూపొందించిన ఈ ఎగిరే ఓడ సాధారణమైన ఓడల కంటే పదిరెట్లు వేగంగా ప్రయాణిస్తుంది. హెూవర్ ఇంజిన్లతో తయారుచేసిన ఈ ఓడ బ్యాటరీలతో పనిచేస్తుంది. ఒకేసారి మొత్తం 22 కిలోల బరువు వరకు సరుకు రవాణా చేయగలదు. ఇక దీనికున్న పది అడుగుల పొడవైన రెక్కల సాయంతో, ఈ నౌక దాదాపు సముద్రంపై నుంచి 80 కిలోమీటర్ల పరిధి మేరకు ఎగురుతుంది. ఇది గంటకు గరిష్ఠంగా 19 నుంచి 27 మైళ్ల (సుమారు 30 కిలోమీటర్ల నుంచి 43 కిలోమీటర్ల) వేగంతో ప్రయాణిస్తుంది. దీనిని ప్రధానంగా సరుకుల రవాణా కోసం రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. త్వరలోనే ఈ ఎగిరే ఓడల్లో మరో రెండు మోడల్స్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం.

# తునిలో బాలుడి కిడ్నాప్

## గాలింపు చేపట్టిన పోలీసులు

**కాకినాడ,(క్రైమ్ మిర్రర్):** కాకినాడ జిల్లాలోని తునిలో పరమేశ్ అనే బాలుడి కిడ్నాప్ తీవ్ర కలకలం రేపింది. భాష్యం స్కూల్ లో ఒకటవ తరగతి చదువుతున్న బాలుడుని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుని వెళ్లారు. ఈ రోజు ఉదయం 8 గంటలకు బాబుకి టానిక్ పట్టించాలని చెప్పి.. పాఠశాల నుంచి బయటకు తీసుకొచ్చారు సదరు దుండగులు. ఇక, మధ్యాహ్నం లంచ్ బాక్స్ పట్టుకుని స్కూల్ కి పేరెంట్స్ వెళ్లారు. పాఠశాలలో తమ కొడుకు లేకపోవడంతో ఒక్కసారిగా ఆ తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఇక, స్కూల్ మొత్తం గాలించినప్పటికి బాలుడి ఆచూకీ కనిపించకపోవడంతో పాఠశాల యాజమాన్యాన్ని నిలదీయగా టానిక్ పట్టించాలని చెప్పి.. కొందరు వచ్చి తీసుకెళ్లారని తెలపడంతో.. తక్షణమే, తుని పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో, కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాబు ఆచూకీ కోసం గాలిస్తున్నారు.. అసలు ఎవరో తెలియకుండా స్కూల్ నుంచి బాబుని ఎలా బయటికి పంపించారని తల్లిదండ్రులు భాష్యం స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. కాగా, తుని బాలుడు కిడ్నాప్ కేసును పోలీసులు వేగవంతం చేశారు. ఇద్దరు వ్యక్తులు స్కూటర్ పై స్కూల్ కి వచ్చి బాబును తీసుకుని వెళ్లినట్టు గుర్తించారు. బాబు తండ్రికి ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. బాలుడిని తీసుకుని వైజాగ్ వైపు వెళ్లినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులతో విభేదాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలోనూ ఎంక్వైరీ చేస్తున్నారు. తల్లితండ్రులు అనుమతి లేకుండా బాబుని స్కూల్ నుంచి పంపించిన టీచర్లను సైతం పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ట్రంప్ సుంకాల కొరడాతో మార్కెట్లో ఒడిదుడుకులు

## మరోమారు పడిపోయిన రూపాయి విలువ



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది. డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలను, వాటి కరెన్సీలను ప్రభావితం చేస్తోంది. సోమవారం డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 44 పైసలు తగ్గి చారిత్రాత్మక కనిష్ట స్థాయి 87.9400కి చేరుకుంది. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కారణంగా ఈ తగ్గుదల సంభవించిందని చెబుతున్నారు. రూపాయి పతనం తర్వాత, భారత స్టాక్ మార్కెట్‌లో కూడా పెద్ద క్షీణత కనిపిస్తోంది. ముఖ్యంగా మెటల్ సెగ్మెంట్ షేర్లు భారీ క్షీణతను చూస్తున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం వల్ల సామాన్యుడి జేబుపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతి చేసుకున్న వస్తువుల ధర పెరుగుతుంది. దీని కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. డాలర్ ధర పెరిగితే వస్తువులను దిగుమతి చేసుకోవడానికి మరిన్ని రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. రూపాయి విలువ పతనం వల్ల పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవచ్చు.రూపాయి బలహీనపడటం వల్ల మొబైల్ ఫోన్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగవచ్చు. దీనికి తోడు, దిగుమతి చేసుకున్న ముడి పదార్థాల ధర కారణంగా, ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది, ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతుంది. విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు, విదేశాలకు ప్రయాణించే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు కూడా పెరుగుతాయి.రూపాయి విలువ పతనం కారణంగా, దిగుమతులపై ఆధారపడిన వ్యాపారాలకు సవాలు పెరుగుతుంది. ఎందుకంటే పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చు లాభాల మార్జిన్‌లపై ఒత్తిడి తెస్తుంది. విదేశీ కరెన్సీలో రుణాలు తీసుకునే కంపెనీలు అధిక తిరిగి చెల్లించే ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఎగుమతి చేసే వ్యాపారాలు, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, రత్నాలు, ఆభరణాలు వంటి రంగాలు విదేశాల నుండి డాలర్లలో చెల్లింపులను అందుకుంటాయి కాబట్టి కొంత ప్రయోజనం పొందవచ్చు.

# పాక్ అమన్-2025 యుద్ధ విన్యాసాలు

## చైనా పాల్గొనడంపై భారత్ ఆందోళన

**లాహోర్, (క్రైమ్ మిర్రర్):** పాక్ చేపట్టిన అమన్-2025 యుద్ధ విన్యాసాల్లో తాజాగా చైనా కూడా భాగమైంది. హిందూ మహా సముద్రంలో చైనా బలోపేతం అవుతున్న వేళ ఈ పరిణామాలు మరింత ఆందోళనకరంగా మారాయి. ఫిబ్రవరి 7-12 వరకు జరిగే ఈ విన్యాసాల్లో మొత్తం 32 దేశాలు పాల్గొన్నాయి. వీటిల్లో అమెరికా జపాన్, ఇటలీ, మలేషియా సహా చైనా వంటి దేశాలు ఉన్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్, హెలికాప్టర్, మెరైన్ దళాలు దీనిలో పాల్గొన్నాయి. వీరితోపాటు చైనాకు చెందిన సీనియర్ మిలిటరీ అధికారులు హాజరయ్యారు. హిందూ మహాసముద్రంలో యాంటీ పైరసీ ఆపరేషన్లను నిర్వహించడం, సముద్రమార్గాల సంరక్షణ కోసం వీటిల్లో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటీవలే మత్స్య పరిశోధన పేరిట చైనాకు చెందిన రెండు భారీ నౌకలు అరేబియా సముద్రం లోకి ప్రవేశించాయి. వీటిని లాన్‌హై 101, 201గా గుర్తించారు. ఈ విషయాన్ని ఓపెన్ ఇంటెలిజెన్స్ నిపుణుడు డామియన్‌సైమన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. మారిటైమ్ ఇంటెలిజెన్స్ సేకరణ కోసమే బీజింగ్ వీటిని పంపినట్లు నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ నౌకలు తమ మత్స్యకారుల బోట్లకు అదే సమయంలో మిలిటరీకి అవసరమైన సమాచారం సేకరిస్తున్నట్లు భావిస్తున్నారు. ఈ నౌకలకు మాల్దీవుల్లోని చైనా అనుకూల ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తెలుస్తోంది. లాన్ హై 101లో అండర్ వాటర్ డ్రోన్లు, రిమోట్ వెస్సల్స్ కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇవి సముద్రగర్భాన్ని మ్యాపింగ్ చేయగలవని చెబుతున్నారు. ఇప్పటికే చైనా ఫిషింగ్ బోట్లను రానీయకూడదని పాకిస్థాన్, శ్రీలంకలోని మత్సకారులు ఆందోళనలు కూడా చేశారు.

# బందీలకు హమాస్ చిత్రహింసలు

## నెలల తరబడి ఆహారం లేకుండా చేశారు: ట్రంప్

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం అమలుచూస్తుంటే సహనం నశిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. బందీలను హోలోకాస్ట్ బాధితులతో పోల్చారు. హమాస్ విడుదల చేస్తున్న ఇజ్రాయెలీ బందీలను చూస్తుంటే మనసు చలించిపోతుందని అన్నారు. బందీలు నెలలతరబడి ఆహారం లేకుండా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నట్లు కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవన్నీ చూస్తూ తాము ఎంతకాలం సహనంతో ఉంటామో తెలియట్లేదని పేర్కొన్నారు. హమాస్‌లో 491 రోజులు బందీలుగా ఉండి తాజాగా విడుదలైన ముగ్గురు ఇజ్రాయెలీలు ఎల్ షరాబీ(52), ఒహాద్ బెన్ అమి (56), ఓర్ లెవీలు పూర్తిగా బలహీనంగా కనిపించడంతో వారి కుటుంబ సభ్యులు, ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బందీలుగా మారకముందు, తరువాత వారికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వాటిపై ట్రంప్ స్పందిస్తూ గాజాను స్వాధీనం చేసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. తమ ఆధ్వర్యంలో దానిని పునర్ నిర్మించే బాధ్యత ఇతరులకు అప్పగిస్తామన్నారు. అయితే అంతిమంగా గాజాను తాము స్వాధీనం చేసుకోవాలనుకుంటున్నామన్నారు. హమాస్ తిరిగి బలపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత యూఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం లేదు కనుకే పాలస్తీనియన్లు శిథిలమైన గాజాలోకి రావాలనుకుంటున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే దీని కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. బందీల పరిస్థితిపై తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. వారి బలహీనమైన, చిక్కిపోయిన శరీరాలను చూసి తాను దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని అన్నారు. వారి పరిస్థితి తనను ఎంతగానో కలచివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. గాజా కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య బందీల మార్పిడి కొనసాగుతోంది. ఒప్పందం తొలిదశలో భాగంగా హమాస్ 33 మంది బందీలను, ఇజ్రాయెల్ దాదాపు 1,800కు పైగా పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనుంది.గాజాను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మండిపడ్డారు. గాజాను పూర్తిగా ఖాళీ చేయించి.. దానిని 'రివేరా ఆఫ్ మిడిల్ ఈస్ట్'గా మార్చాలని ట్రంప్ కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఒక ప్రాంతంలోని ప్రజలను ఇతర ప్రాంతాలకు వెళ్లిపోమని శాసించడం సరైన చర్య కాదని..అంతర్జాతీయ చట్టాలకు అది విరుద్ధమన్నారు. ఇదంతా ట్రంప్ ఎలా చేయబోతున్నారో వేచి చూస్తామని పేర్కొన్నారు.

# శ్రీవారి సేవలో చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపం వద్ద ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఎల్వో శ్రీ వరప్రసాదరావు, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, పేష్కార్ శ్రీ రామకఅష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చమి బైపాస్‌కు వంగవీటి రంగా పేరు

## సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ


**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు. వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు.

# సీఐడీ అధికారుల ఎదుట గైర్హాజరైన రాంగోపాల్ వర్మ

## సినిమా ప్రమోషనల్ వల్ల రాలేకపోతున్నానని వివరణ



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** గుంటూరు సీఐడీ అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరపున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై సీఐడీ అధికారులు ఎలా స్పందిస్తారనే ఆసక్తి నెలకొంది. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాపై సీఐడీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా ఉందని ఆర్జీవీపై ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆర్జీవీ విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు సీఐడీ కూడా ఆర్జీవీని విచారించాలని నిర్ణయించింది. అయితే సీఐడీ విచారణకు దర్శకుడు గైర్హాజరవడంతో తదుపరి కార్యచరణ ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. సోమవారం సీఐడీ అధికారులు విచారణ కోసం డైరెక్టర్ రాంగోపాల్ వర్మను గుంటూరు సీఐడీ కార్యాలయానికి రమ్మన్నారని.. విచారణ హాజరుకావడానికి కొంత టైం అడిగామని న్యాయవాది నానిబాబు తెలిపారు. దానికి సంబంధించిన వినతి పత్రాన్ని అధికారులకు అందించామన్నారు. సీఐడీ విచారణకు హాజరుకావడానికి రాంగోపాల్ వర్మ 8 వారాలు టైం అడిగారని ఆర్జీవీ అడ్వకేట్ నానిబాబు వెల్లడించారు. కాగా.. ఇటీవల ఒంగోలు సీఐ ముందు ఆర్జీవీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై గత ఏడాది నవంబర్ 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నవంబర్ 19, 25 తేదీల్లో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరుకాలేదు. పోలీస్ విచారణకు హాజరుకాకుండా కొద్ది రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందారు ఆర్జీవీ. ఈనెల 4న విచారణకు రావాలని పోలీసులు మరోసారి నోటీసులు ఇవ్వగా.. ఈనెల 7న విచారణకు హాజరయ్యారు రాంగోపాల్ వర్మ. దాదాపు 12 గంటల పాటు ఆర్జీవీ విచారణ కొనసాగింది.



# అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది : పవన్ కల్యాణ్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. “టెంపుల్ మూమెంట్ ” అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు.

# శ్రీశైలంలో భారీగా శివరాత్రి వేడుకలు

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు అధికారులతో సమీక్షించిన మంత్రులు

**శ్రీశైలం,(క్రైమ్ మిర్రర్):** శ్రీశైలంలో మహాశివరాత్రి వేడుకలను బ్రహ్మాండంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎక్కడా లోటుపాట్లు లేకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై మంత్రులు కీలక సమీక్ష నిర్వహించారు. మల్లన్నను దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో మంత్రులు ఆనం రాం నారాయణరెడ్డి, వంగలపూడి అనిత, జానార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. 'శ్రీశైలం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. నల్లమల ప్రాంతం నుంచి వచ్చే వారికి తాగునీరు, ఆహారం అందిస్తాం. శ్రీశైలం పార్కింగ్ నుంచి సత్రాల వద్దకు వాహనాల్లో ఉచిత ప్రయాణం. ప్రతి భక్తుడికీ ఉచితంగా లడ్డూ ప్రసాదం ఇస్తాం. బ్రహ్మోత్సవాల్లో ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ ఉంటుంది. దోర్నాల ఘాట్ రోడ్డుకు మరమ్మతులు చేసి ఇబ్బంది లేకుండా చూస్తాం' అన్నారు. అంతకుముందు మంత్రులంతా ఆయా ప్రాంతాలను సందర్శించారు. మల్లన్నను దర్శించుకున్నారు.

# అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

ఎపి స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు. అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు.



# సాయిపల్లవి న్యాయం చేయగలదనే నమ్మకం

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన 'బుజ్జి తల్లి, శివ శక్తి, హైలెస్సో హైలెస్సా' పాటలు మ్యూజిక్ చార్టులలో టాప్ ప్లేస్‌లో, అలాగే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్మాత అల్లు అరవింద్ హీరోయిన్ సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకు రాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. మేము అనుకున్నట్లుగానే సాయిపల్లవి వందశాతం న్యాయం చేసింది' అన్నారు. ఇటీవల సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పాడు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు' అని అన్నారు. కాగా, ఇప్పుడు ఆమె పూర్తిగా కోలుకొని తండేల్ ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు.



# అందరూ దయతో ఉండండి

రష్మిక
ఇంట్రెస్టింగ్ పోస్ట్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.

# విజయ్ సినిమా టైటిల్ అదేనా?

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా సినిమా టైటిల్ ఏమిటన్నది అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. 'వీడీ 12' వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. గతంలో విడుదల చేసిన ఫస్ట్‌గ్లింప్స్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. టైటిల్‌ను త్వరలో ప్రకటిస్తామని నిర్మాత సూర్యదేవర నాగవంశీ కొద్దిరోజుల క్రితం తన సోషల్‌మీడియా ఖాతాలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ ఏమిటన్నది అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'సామ్రాజ్యం' అనే టైటిల్‌ను ఖరారు చేయబోతున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ఇదంతా సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారమేనని, టైటిల్ గురించి అతి త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం. ఈ సినిమా మే నెలలో ప్రేక్షకుల ముందుకురానుంది.





# ఇది మన ఇంటి కథ

సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ '3బీహెచ్‌కే'. శ్రీగణేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. అరుణ్‌విశ్వ నిర్మాత. గురువారం ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. 'ఇది మన ఇంటి కథ. ఈ ఇంట్లోనే చిన్న చిన్నగా చాలా కథలున్నాయి. ఇది మాసాల డబ్బా కాదు. అమ్మగారి చిన్న బ్యాంక్. ఇది నాన్నగారి సెంటిమెంట్ బీరువా' అంటూ సిద్ధార్థ్ వాయిస్‌ఓవర్‌తో మొదలైన టీజర్ ఇంట్రెస్టింగ్‌గా సాగింది. శరత్‌కుమార్, దేవయాని, యోగిబాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అమృత్ రామ్‌నాథ్, సంభాషణలు: రాకేందుమౌళి, రచన-దర్శకత్వం: శ్రీగణేష్.



# బలగం వేణు.. ఎల్లమ్మకు సర్వం సిద్ధం

బలగం సినిమాతో దర్శకుడిగా మారి తోలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగ్గి÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండింగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్దండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.